క్లుప్తంగా

నేటినుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల రోడ్‌షో

తెనాలి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెనాలి నియోజకవర్గంలో సోమవారం నుంచి రోడ్‌షో పాదయాత్రలు ఆరంభం కానున్నాయి. మే 13న పోలింగ్ జరగనున్నందున మే 10 వరకు పాదయాత్రలు కొనసాగనున్నాయి. మధ్యలో ఈనెల 21, 22 తేదీల్లో విరామంగా నిర్ణయించారు. ఈనెల 22వ తేదీన తెనాలి శాసనసభ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ నామినేషను దాఖలు చేయనున్న విషయం తెలిసిందే. రోడ్‌షో షెడ్యూలులో భాగంగా తొలిరోజున సాయంత్రం 4 గంటలకు పట్టణ చినరావూరు పార్కు నుంచి పాదయాత్రను ప్రారంభిస్తారు. గుంటూరు పార్లమెంటు అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, తెనాలి శాసనసభ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌లు పాల్గొంటారు. బోసురోడ్డు, గాంధీచౌక్, మెయిన్‌రోడ్డు మీదుగా మార్కెట్ ఏరియాలోని అన్నాబత్తుని పురవేదిక వరకు పాదయాత్ర కొనసాగుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెనాలి కార్యాలయం ప్రకటించింది.

ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే శక్తులను శిక్షించాలి

తెనాలి : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నమని జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబొమ్మ కిషోర్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో అరాచక శక్తులు రాజకీయ నేతలకు ప్రత్యక్ష, పరోక్ష దాడులకు దిగటం సమంజసం కాదన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా స్వేచ్ఛగా తమ పార్టీ నినాదం, మేనిఫెస్టో, పథకాలు ప్రచారం చేసుకునే హక్కును ఎన్నికల కమిషన్, ప్రజాస్వామ్యం కల్పించినట్టు గుర్తుచేశారు. పార్టీలు ఏవైనా శాంతియుత రాజకీయ వాతావరణం కల్పించేలా సహకరించాలని అభిప్రాయపడ్డారు. ఎన్నికల వాతావరణాన్ని చెడగొట్టి, ప్రజల్ని భయభ్రాంతులను చేస్తూ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే శక్తులను కఠినంగా శిక్షించాలని కిషోర్‌గౌడ్ ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తిచేశారు.

కూటమికి ఓటమి భయంతోనే దాడి

తెనాలి : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై దాడిచేయడం ప్రతిపక్షాల పిరికిపంద చర్య అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుంటూరు కృష్ణ అన్నారు. ఆదివారం కొత్తపేటలోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ విజయవాడలో మేమంతా సిద్ధం బస్సుయాత్రలో సీఎం జగన్‌పై రాళ్లతో దాడిచేసి గాయపరచటాన్ని ఆయన ఖండించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు, తనయుడు లోకేష్ ప్రోత్సాహంతోనే ఈ దాడి జరిగిందని ఆరోపించారు. మేమంతా సిద్ధం సభలు, బస్సుయాత్రకు ప్రజలనుంచి వస్తున్న విశేష ఆదరణను చూసి కూటమికి ఓటమి భయం పట్టుకుందన్నారు. మూడు పార్టీలు కలిసినా ప్రజలనుండి స్పందన లేకపోవంతో ఇలాంటి అవాంఛనీయ దాడులకు ప్రేరేపించి ఉంటారని అన్నారు. వీరితో పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు మైలా విజయ్, కొమ్ము అబ్రహాం లింకన్ ఉన్నారు.

16న 'అనితరుడు' పుస్తక పరిచయ సభ

తెనాలి : పట్టణానికి చెందిన సమతా ఆర్ట్స్ థియేటర్–ప్రజ్వలిత సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 16న తెలుగు నాటకరంగ దినోత్సవం నిర్వహించనున్నారు. కొత్తపేటలోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రమ్‌లో సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభమయ్యే వేడుకల్లో తొలుత ఖమ్మం జిల్లాకు చెందిన కవి, రచయిత మొవ్వా శ్రీనివాసరావు కవితాంతరంగ విశ్లేషణలు ఎట్ 366పై రూపొందించిన 'అనితరుడు' పుస్తకం పరిచయ సభ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 'భిన్నస్వరాలు' జుగాష్‌విలి అధ్యక్షతన జరిగే సభలో కనపర్తి బాబూరావు, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, అంబటి మురళీకృష్ణ, గరికపాటి శ్రీనివాసరావు మాట్లాడతారు. మొవ్వా శ్రీనివాసరావు స్పందన తెలియచేస్తారు. అనంతరం 'ముట్టడి' ప్రకాష్ రచన 'మానవ రాజ్యంలో' అనే సాంఘిక నాటికను ఆయన దర్శకత్వంలోనే ప్రదర్శిస్తారు. సమతా ఆర్ట్స్ థియేటర్ 45వ వార్షికోత్సవం సందర్భంగా ముట్టడి నాటకం ప్రదర్శించిన నటీనటులు, సాంకేతిక నిపుణులను ఇదే వేదికపై సత్కరిస్తారు.సభకు ముందు ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్య బృందంచే నృత్యప్రదర్శనలు ఉంటాయని వివరించారు.

అగ్ని ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

తెనాలి రూరల్: అగ్ని ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి కె. కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కొత్తపేటలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేసవి కాలంలో అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అగ్ని ప్రమాదాల సమయంలో నివారించేందుకు విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు నివాళి అర్పించారు. అనంతరం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు పలు సూచనలు చేశారు. అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్ ద్వారా ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ నెల 20 వరకు జరిగే వారోత్సవాల్లో భాగంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

రాజ్యాంగ నిర్మాత..స్ఫూర్తి ప్రదాత

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తనయుడు సత్యనారాయణ
- తెనాలిలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు
- జై భీమ్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు కఠెవరపు దేవానంద్



అంబేడ్కర్ చిత్రంలోని ఒక సన్నివేశం

తెనాలి అర్బన్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అందరికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తనయుడు అన్నాబత్తుని సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని రైల్వేస్టేషన్ రోడ్డులోని విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసేందుకు ఆయన చేసిన కృషి మరువరానిదన్నారు. వెనుకబడిన వర్గాల వారి కోసం ప్రత్యేక రిజర్వేషన్ వ్యవస్థను రాజ్యాంగంలో పొందుపరచి అమలుచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ తెనాలి పట్టణ క్లస్టర్–2 అధ్యక్షుడు షేక్ దుబాయ్‌బాబు, కౌన్సిలర్లు యాతాటి అనిల్, మొగల్ అహ్మద్‌బేగ్, వైఎస్సార్‌సీపీ నాయకులు కాకిదేవ సహాయం, మేకల రవికుమార్, నల్లగండ్ల రవిచంద్ర, బేతాళ భూషణం, కనపర్తి అనిల్, కుర్రా జశ్వంత్, విస్సా డేవిడ్ కోట రమేష్ నాయకుడు, బండ్లమూడి నాని, కె.నాగమల్లేశ్వరరావు, చిక్కాల రవీంద్ర, రాజ్‌కుమార్, మన్నవ ప్రభాకర్, అక్కిదాసు కిరణ్, కొమ్ము రాయల్ పాల్గొన్నారు.

- అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని చినరావూరులోని ఆయన విగ్రహానికి జనసేన, టీడీపీ, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశాజ్యోతి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రసాద్, డేవిడ్, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కంచర్ల ఏడుకొండలు, మల్లవరపు విజయ్, పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.
- అంబేడ్కర్ జయంతిని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెనాలి యూనిట్ అధ్యక్షులు మాచిరాజు రామకృష్ణమూర్తి, నాయకులు మహ్మద్ అజ్గర్ ఆలీ, పినపాటి రవికుమార్, సోమయ్యశాస్త్రి, బేతాళ ప్రసాద్, గరికపాటి సుబ్బారావు, బెల్లకొండ హృదయరాజు, జల్లి గంటయ్య పాల్గొన్నారు.



రైల్వేస్టేషన్ రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

- మారీసుపేటలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు, నాయకులు పొన్నూరు నాగ సూర్యశశిధరరావు పాల్గొన్నారు.
- రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతి సందర్భంగా అంబేడ్కర్ సేవా ట్రస్ట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కె.అబ్రహం లింకన్, నాయకులు సందీప్, దాసు, జయకుమార్, రవీంధ్ర, రవి, ఎజ్రా, సతీష్, బ్రూస్లీ, ప్రభు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సేవా ట్రస్ట్ కార్యాలయంలో జయంతి వేడుకలు



అంబేడ్కర్‌కు నివాళి

తెనాలి : భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను స్థానిక అంబేడ్కర్ సేవా ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి నివాళులర్పించారు. బలహీన వర్గాల ప్రజల కోసం ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. రాబోయే తరాలకు ఒక దిక్సూచిని అందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను స్మరించుకున్నారు. డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్, దూబా సందీప్, పాముల దాసు, జయకుమార్, రవీంద్ర, రవి, ఎజ్రా, సతీష్, బ్రూస్లీ, ప్రభు, ఎంఈవో జయంతిబాబు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

తెనాలి అర్బన్ : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జై భీమ్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు కఠెవరపు దేవానంద్ పేర్కొన్నారు. జై భీమ్ ఫెడరేషన్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జై భీమ్ సంస్థ ప్రతినిధులు మన్నవ ప్రభాకర్, కాకిదేవసహాయం, బేతాళ భూషణం, పినపాటి అనిల్, గోరికపూడి బాలరాజు, టి.రాజకుమార్, కొత్తపల్లి రామారావు పాల్గొన్నారు.

- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సల్ యూత్ అధ్యక్షులు పిల్లి ప్రేమరాజు ఆధ్వర్యంలో చినరావూరులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కుర్రా సుజాత, న్యాయవాదులు మోహన్‌రెడ్డి, కోట రమేష్, బేతాల ప్రభాకర్, పిల్లి విద్యాసాగర్, పిల్లి వీరయ్య, సుధాకర్, కిషోర్ పాల్గొన్నారు.
- అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని పెదరావూరులోని ఫిల్మ్ సిటీలో అంబేడ్కర్ సినిమాను ఉచితంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా దర్శకుడు దిలీప్‌రాజా మాట్లాడుతూ అంబేడ్కర్ జీవిత చరిత్రను చిత్రించడం తన పూర్వ జన్మసుకృతమని తెలిపారు.

యుగపురుషుడు అంబేడ్కర్

తెనాలి రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యుగపురుషుడని బాబు జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షుడు మేకల సురేష్ పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని మారీసుపేటలోని కార్యాలయంలో ఆదివారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కమిటీ సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను మాపేందుకు, సమ సమాజ స్థాపన కోసం అంబేడ్కర్ చూపిన మార్గం అనుసరణీయమన్నారు. అత్తోట శరత్, నలుకుర్తి సద్గుణరావు, సిద్దెల కమలాకర్, కొమ్ము రాయల్, కొండముది బోసు, అత్తోల శ్యాంబాబు, పినపాటి కొండలరాజు, యడ్లపల్లి అనిల్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో : అంబేడ్కర్ జయంతి వేడుకలను తెనాలి పట్టణ భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు అడపా సంపత్‌రాయుడు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ వారసత్వాన్ని ప్రధాని నరేంద్రమోడీ కొనసాగిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర పదాధికారి నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ గాజుల వెంకయ్య నాయుడు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మారుస్తారని ప్రతిపక్షాల మాట వాస్తవం కాదన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కటారి వాసుదేవనాయుడు, మహిళా మోర్చా నాయకురాలు మల్లవరపు కనకదుర్గ, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కుశల్‌రాజ్ జైన్, పట్టణ ఉపాధ్యక్షుడు శిఖ రవీంద్ర, దూర వీరయ్య, టి. వెంకటేశ్వరరావు, కార్యదర్శి కోవూరు శ్రీనివాసు, సందీప్, రఘు పాల్గొన్నారు.

అంబేడ్కర్ కు ఘన నివాళి

కొల్లిపర : మండల కేంద్రంలో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంతలూరు గ్రామంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి యువత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కె.భూషణం, జె.సురేంద్ర, సిహెచ్ సుధాకర్, కె.బాబి, ఎం.మున్న, జి.ప్రభాస్, డి.బాబి, డి.కిరణ్, కె.వందనం, డి.సన్ని, డి.సురేష్ తదితరులు పాల్గొన్నారు. కొల్లిపర గ్రామ పంచాయతీ కార్యాలయంలో చిత్రపటానికి, ప్రధాన కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ పిల్లి రాధిక, సీపీఎం సీనియర్ నాయకులు ములకా శివసాంబిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోట చంద్రశేఖర్, కంచర్ల అమృతరాజు, మంద్రు రాజు, టి.బాబీ, పిల్లి గంగాధర్, మండే వంశీ, కంచర్ల శ్రీకాంత్,రైటర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



పెన్షనర్స్ హాలులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అసోసియేషన్ నాయకులు



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ అబ్రహం లింకన్



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేఆర్ కమిటీ సభ్యులు



జై భీమ్ ఫెడరేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దేవానంద్

అంబేడ్కర్ బాటలో నడవటమే ఆయనకిచ్చే నివాళి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు

తెనాలి : హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ముంబయి) కమిటి ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కౌన్సిల్ కోస్తాంధ్ర అధ్యక్షుడు పల్నాటి నాగరాజు మాట్లాడుతూ బలహీనవర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన బాటలో నడవటమే ఆయనకిచ్చే ఘననివాళి అన్నారు. తెనాలి నియోజకవర్గ కన్వీనర్ నన్నపనేని సునీల్ కుమార్ అంబేడ్కర్ జీవిత విశేషాలను వెల్లడించారు. పట్టణ గౌరవ అధ్యక్షుడు కొసనం నాగ పవన్‌కుమార్, సభ్యులు కె.ఫణికుమార్, ఎం.లిఖిత్, ఎం.మణికంత, చరణ్ పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సర్పంచ్ రాధిక



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అంబేడ్కర్ యూత్



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ చందు సాంబశివుడు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జనసేన నేత నాదెండ్ల మనోహర్, నాయకులు

సీఎం జగన్‌పై దాడి అమానుషం

తెనాలిలో నల్లబ్యాడ్జీలతో వైఎస్సార్‌సీపీ నాయకుల నిరసన



నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్ తనయుడు సత్యనారాయణ

తెనాలి అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం చేయడం బాధాకరమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తనయుడు అన్నాబత్తుని సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ తెనాలి నియోజకవర్గం ఆధ్వర్యంలో సీఎం జగన్‌పై జరిగిన దాడికి నిరసనగా ఆదివారం రైల్వేస్టేషన్ రోడ్డులో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. జై జగన్, జై జై వైఎస్సార్‌సీపీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మంచి ప్రజాదరణ లభించిందని చెప్పారు. సీఎం జగన్ చేపట్టిన మేము సిద్ధం బస్సుయాత్రకు విశేష ప్రజా స్పందన లభించడాన్ని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సీఎం జగన్‌పై జరిగిన దాడి అమానుషమని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడులకు దిగుతున్న టీడీపీ, జనసేన, బిజెపి కూటమికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, రాష్ట్ర ఇరిగేషన్ కార్పోరేషన్ డెరెక్టర్ మన్నవ ప్రభాకర్, వైఎస్సార్‌సీపీ క్లస్టర్–2 అధ్యక్షుడు షేక్ దుబాయ్‌బాబు, కౌన్సిలర్లు మొగల్ అహ్మద్‌బేగ్, వైఎస్సార్‌సీపీ నాయకులు కాలిదాసు వెంకటసత్యం, సిరి కృష్ణ, దేసు శ్రీనివాసరావు, కొమ్ము రాయల్, కఠెవరపు దేవానంద్, ఈద్గా గౌస్, పినపాటి అనిల్, కఠారి హరీష్, అక్కిదాసు కిరణ్‌కుమార్, సీమోను, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ విప్లవం తెచ్చిన సీఎం జగన్

ఎమ్మెల్యే సతీమణి పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక



తెనాలి అర్బన్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ విప్లవాన్ని తీసుకువచ్చారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సతీమణి పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక కోరారు. పట్టణంలోని 35వ వార్డులోని గంగానమ్మపేటలో ఆదివారం సాయంత్రం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని, అభివృద్ధిని తెలియజేసి వాటికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కౌన్సిలర్ గొడవర్తి శ్రీ సాయి హరేరామ్, 35వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు చెరుకూరి సురేష్, తాడిబోయిన నాగార్జున, బ్రహ్మం, తాడిబోయిన పోలురాజు, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పవన్ అభిమానినే చితకబాదిన జనసైనికులు



దాడికి గురైన దిలీప్‌నాయుడు

తెనాలి రూరల్ : జనసేన అధినే పవన్‌కళ్యాణ్ పర్యటనలో జన సైనికులు అత్యుత్సాహం ప్రదర్శించారు. పవన్ అభిమాని అయిన ఓ కాపు యువకుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పవన్ కళ్యాణ్‌పై రాళ్ల విసిరాడని పుకారు చెలరేగడంతో అతనిపై విచక్షణారహితంగా దాడి చేశారు. బాధితుడు, పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పొన్నూరు మండలం మామిళ్లపల్లికి చెందిన సరిగిరి దిలీప్‌నాయుడు తెనాలిలో ఆదివారం సాయంత్రం జరిగిన పవన్‌కళ్యాణ్ రోడ్ షో, బహిరంగ సభలో పాల్గొనేందుకు వచ్చాడు. ఇక్కడి సుల్తానాబాద్‌లోని హెలిప్యాడ్ నుండి పవన్ కళ్యాణ్ కొంత దూరం కారు నుండి అభిమానులకు అభివాదం చేస్తూ వచ్చి వారాహి వాహనంలోకి మారారు. ఈ మార్గంలోనే ఉషోదయ కళ్యాణమండపం వద్ద దిలీప్ పవన్ రాక కోసం వేచి ఉన్నాడు. పవన్ కళ్యాణ్ అటుగా వెళ్లగానే ఓ యువతితో దిలీప్ అసభ్యంగా ప్రవర్తించాడంటూ ఆమె తండ్రి అతనిపై దాడి చేశాడు. పక్కనే ఉన్న జన సైనికులు కలుగజేసుకుని దాడి చేస్తుండడంతో సమీపంలోని చెట్టు ఎక్కాడు. అయినా జనసైనికులు కిందకు లాగడంతో తనను రక్షించుకునేందుకు అందుబాటులో ఉన్న రాయి తీసుకున్నాడు. రాళ్లతో దాడి చేస్తున్నాడని జనసైనికులు కేకలు వేయడంతో అక్కడే ఉన్న మరి కొందరు పవన్ కళ్యాణ్‌పై రాళ్లు వేశాడని కేకలు మొదలు పెట్టారు. యువకులు పెద్ద ఎత్తున గుమికూడి దిలీప్‌పై దాడి చేస్తున్న క్రమంలో కళ్యాణమండపం ఆవరణలోకి పరుగెత్తాడు. వెంబడించిన జనసైనికులు అతనిపై విచక్షణారహితంగా దాడి చేశారు. కళ్యాణ మండపం సమీపంలోనే విధుల్లో ఉన్న గుంటూరు స్పెషల్‌బ్రాంచి ఇన్‌స్పెక్టర్ ఎస్ వెంకట్రావు, మరో మహిళా ఎస్ఐ, తెనాలి రూరల్, త్రీ టౌన్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుళ్లు శివ, తిరుమల రావు, ఇతర సిబ్బంది హుటాహుటిన దాడి జరిగిన ప్రదేశానికి వెళ్లారు. బాధితుడు దిలీప్‌ను పోలీసులు చుట్టుముట్టి అతని ప్రాణాలను రక్షించారు. పవన్ కళ్యాణ్ అభిమానినైన నేను ఆయనపై రాళ్లు ఎందుకు వేస్తానంటూ బాధితుడు వాపోయాడు. ప్రస్తుతం అతను పోలీసుల అదుపులో ఉన్నాడు. వివాదానికి కారణమేంటన్నదీ విచారిస్తున్నారు.

నేటి నుంచి కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు

తాడేపల్లిరూరల్ : ఎంటీఎంసీ పరిధి సీతానగరంలో ఉన్న శ్రీ సీతాసమేత కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సీతారామస్వామి దివ్య తిరు కళ్యాణ మహోత్సవం, అన్నదానం, గురువారం సాయంత్రం కృష్ణానదిలో తెప్పోత్సవం నిర్వహించనున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని పేర్కొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

కొల్లిపర : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తనయులు అన్నాబత్తుని సత్యనారాయణ, అన్నాబత్తుని అఖిల్‌గణేష్ , కొల్లిపర ఎంపీపీ భీమవరపు పద్మావతి, సర్పంచ్ రాధిక, మాజీ జెడ్పీటీసీ బట్టిప్రోలు వెంకటలక్ష్మి, బట్టిప్రోలు శ్రీనివాసరావు లతో కలసి కొల్లిపర గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలల్లో ఆదివారం ఎన్నికల ప్రచారానికి చేపట్టారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రధాన కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి, ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి, పార్టీ గ్రామ కన్వీనర్ భీమవరపు శివ కోటిరెడ్డి, ఎంపీటీసీ కె.శ్రీలత, ఝాన్సీ, పార్టీ నాయకులు జొన్నల శివారెడ్డి, బీమవపు సంజీవరెడ్డి, అన్నవరపు రమేష్, చెంచల రామిరెడ్డి, పిల్లి గంగాధర్, మంద్రు రాజు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్ చిన్న కుమారుడు అన్నాబత్తుని అఖిల్‌గణేష్

విజ్ఞాన భారతి రాష్ట్ర కార్యదర్శిగా ఆచార్య సుబ్రహ్మణ్యం

తాడేపల్లిరూరల్ : విజ్ఞాన భారతి ఆంధ్రప్రదేశ్ విభాగ శాఖ భారతీయ విజ్ఞాన మండలి ఏడవ సర్వసభ్య సమావేశంలో వడ్డేశ్వరం కేఎల్ యూనివర్శిటీ ప్రిన్సిపల్ ఆచార్య కె. సుబ్రహ్మణ్యంను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు యూనివర్శిటీ వీసీ డాక్టర్ పార్థ సారథివర్మ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆచార్య కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతీయ మూలాలను సమాజానికి పరిచయం చేసే దిశగా భారతీయ విజ్ఞాన మండలి చేస్తున్న కార్యక్రమాలకు తనవంతు కృషి చేస్తానన్నారు. అధ్యక్షులు రమేష్, ఇతర సభ్యులతో కలసి పనిచేస్తానన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...



తెనాలి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతిని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ చినరావూరులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం తెనాలి నియోజకవర్గ అధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగ రచనాకర్తగా, న్యాయవాదిగా, ఆర్థికశాస్త్రవేత్తగా, దేశ తొలి న్యాయశాఖ మంత్రిగా డాక్టర్ అంబేడ్కర్ సేవలను స్మరించుకున్నారు. సంఘం తెనాలి పట్టణ అధ్యక్షుడు కుర్రా శ్రీను, మున్సిపల్ కౌన్సిలరు కుర్రా సుజాత, నిడుబ్రోలు సుబ్రహ్మణ్యం, కుర్రా యశ్వంత్, జొన్నాదుల మురళి, జొన్నాదుల సురేష్ పాల్గొన్నారు.